నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# మహబూబ్‌నగర్

నారాయణపేట

సోమవారం 23 అక్టోబర్ 2023 | MONDAY, OCTOBER 23, 2023 | MAHABUBNAGAR NARAYANPET | పేజీలు PAGES : 12









బూత్ ఇన్‌చార్జిల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

## కార్యకర్తలే మా బలం..

- ఏ పార్టీకి లేనంత బలగం బీఆర్‌ఎస్‌కు ఉన్నది..
- ఎలక్షన్లప్పుడు వచ్చే గెస్ట్ క్యారెక్టర్లతో జాగ్రత్త
- రానున్న ఎన్నికల్లో గులాబీ పార్టీదే హవా
- ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్

8



జడ్చర్ల పట్టణంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

## బతుకమ్మ సంబురం

- ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు
- ఉత్సాహంగా ఆడిపాడిన మహిళలు
- చెరువుల్లో నిమజ్జనం చేసిన ఆడపడుచులు
- నేడు విజయదశమి

లోపలి పేజీల్లో.. 4 & 5

# పేదింటికి భరోసా

## గులాబీ మ్యానిఫెస్టో అద్భుతం

- కేసీఆర్ బీమాతో ప్రతి కుటుంబానికి ధీమా
- తెల్లరేషన్ కార్డుదారులందరికీ ఉచిత ఆరోగ్య బీమా
- ప్రతి ఒక్కరికీ రూ.5 లక్షల ఇన్సూరెన్స్
- ప్రభుత్వమే చెల్లించనున్న ప్రీమియం
- బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోలో రూపొందించిన సీఎం కేసీఆర్
- ప్రభుత్వ హామీతో ప్రజల్లో పెరిగిన భరోసా
- ఉమ్మడి జిల్లాలో తొమ్మిది లక్షల కుటుంబాలకు ప్రయోజనం

బీఆర్‌ఎస్ సర్కారు ప్రజా సంక్షేమం కోసం ఎన్నో రకాల పథకాలను అమలుచేస్తున్నది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూనే.. కొత్త వాటికి శ్రీకారం చుడుతున్నది. సీఎం కేసీఆర్ మాట ఇచ్చాడంటే తప్పకుండా అమలు చేస్తారన్న నమ్మకం ప్రజల్లో బలంగా ఉన్నది. ఈ క్రమంలో రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఇటీవల ముఖ్యమంత్రి బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను ప్రకటించారు. ఇందులో అతి ముఖ్యమైనది 'కేసీఆర్ బీమా.. ప్రతి ఇంటికీ ధీమా'.. ఈ పథకం కింద తెల్ల రేషన్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ రూ.5 లక్షల బీమా సదుపాయం కల్పించడంతోపాటు ప్రీమియం కూడా ప్రభుత్వమే చెల్లించాలని నిర్ణయించింది. ఏ కారణం చేత మరణించినా ఇన్సూరెన్స్ చెల్లించేలా చర్యలు తీసుకోనున్నది. ఉమ్మడి జిల్లాలో తొమ్మిది లక్షల కుటుంబాలకు ఈ పథకం కింద లబ్ధి చేకూరనున్నది. ఇలాంటి నిర్ణయం గతంలో ఏ ప్రభుత్వానికి రాలేదని, ఇది చరిత్రలో నిలిచిపోతుందని, బీఆర్‌ఎస్‌కే తమ పూర్తి మద్దతు అని ప్రజలు ముక్తకంఠంతో నినదిస్తున్నారు.

*- మహబూబ్‌నగర్, అక్టోబర్ 22 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*







